క్లుప్తంగా

ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన



బైక్‌పై పర్యటిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు : మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు కోసం అనువైన ఖాళీ స్థలాలను గురువారం ఎమ్మెల్యే నోముల భగత్ పరిశీలించారు. స్థానిక క్రీడాకారుల వినతి మేరకు ఆయన మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్, చెరువు కట్ట, సీఎంఎస్ గోడౌన్ స్థలాలను పరిశీలించారు. అనువైన స్థలం ఉంటే ఇండోర్‌స్టేడియం, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే నోముల భగత్‌ను స్థానిక యువకులు కోరారు. ఈ సందర్భంగా బైక్‌పై యువకులతో కలిసి చక్కర్లు కొట్టారు. ఆయన వెంట ఎంపీపీ బొల్లం జయమ్మ, బొల్లం రవి, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు కేఎస్ఎన్ రాజు, జనరల్ సెక్రటరీ పెదమాం రాజు, సభ్యులు పోలె గిరి, రాజు, పుల్లయ్య, ప్రణయ్, వెంకన్న, లమ్మన్, తాటి సత్యపాల్, దాస్, కలావతి, బాస్కర్, సైదులు, పగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని పెండ్లి పాకల గ్రామంలో గొర్రెల పంపిణీకి సంబంధించి క్రమ పద్ధతి పాటించకుండా అవకతవకలకు పాల్పడ్డారని, చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు గురువారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోయిని శేఖర్, పాక అనిల్, నేతాళ్ల యాదయ్య, పాక అంజి, తోటకూరి అంజయ్య, బోయిని కష్టయ్య, బోయిని రమేశ్, ఏడుపుల తిరుపతయ్య, పాక కష్టయ్య, యాదయ్య, వెంకటయ్య తదితరులున్నారు.

మెసెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండల వనరుల కేంద్రం త్రిపురారంలో కాంట్రాక్ట్ పద్ధతిన మెసెంజర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెసేంజర్ పోస్టుకు స్థానిక అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి 18 ఏళ్ల నుంచి 45ఏళ్ల లోపు వయసు గల దరఖాస్తు చేసుకోవాలన్నారు. 22వ తేదీ నుంచి 27 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్ల లోపు సడలింపు ఉందని పేర్కొన్నారు.

త్రిపురారం ఎస్ఐగా వీర శేఖర్

త్రిపురారం : సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐ శోభన్ బాబు బదిలీ అయ్యారు. త్రిపురారం మండల నూతన ఎస్ఐగా వీర శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ శోభన్ బాబు సీసీఎస్ నల్లగొండకు బదిలీ కాగా సీసీఎస్ నల్లగొండలో విధులు నిర్వహిస్తున్న వీర శేఖర్ ఇక్కడకు వచ్చారు. నూతన ఎస్ఐ వీర శేఖర్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి : మండలంలోని సాగర్ రోడ్డులోని దోనియాల చెరువు నుంచి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన పరిశోధన కేంద్రం వరకు పైప్‌లైన్ ఏర్పాటు పనులను గురువారం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమ్మ, బత్తాయి అంటు మొక్కల ఉత్పత్తి ద్వారా రైతులకు అందివ్వడంలో పరిశోధన సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.భగవాన్‌మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన కేంద్రం జోనల్ అధికారి వి.సుజాత, యుగంధర్‌రెడ్డి, ఉద్యాన పరిశోధన కేంద్రం సిహెచ్ రాజగౌడ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

హాలియా : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలోని ప్రధాన జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. అనుముల మండల ఇన్‌చార్జ్ గార్లపాటి ప్రసాద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు ఏర్పుల వెంకటయ్య, చరణ్ పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం

నిడమనూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సెక్టార్ అధికారులతో నియోకవర్గ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ప్రతీ పది గ్రామాలను కలుపుతూ ఒక రూట్ మ్యాప్‌ను రూపొందించుకోవాలని సూచించారు. 299 పోలింగ్ కేంద్రలను 32 సెక్టార్లుగా విభజన. ఒక్కో సెక్టార్‌కు పది నుంచి 17 పోలింగ్ బూత్‌ల పర్యవేక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. సమావేశంలో 32సెక్టార్లకు సంబంధించిన అధికారులు, తహసీల్దార్లు కృష్ణయ్య పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయం

మిర్యాలగూడ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తన ఆఖరి శ్వాస వరకు పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ అందించిన సేవలు ఎనలేనివన్నారు. అలాగే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండు అంజయ్య, జెల్లా భిక్షంలు బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏంఎసీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం ఆదర్శనీయమని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. హాలియా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మిర్యాలగూడ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



హాలియా : కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, బత్తుల లక్ష్మారెడ్డి



హాలియా : కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఆఫీసర్స్‌క్లబ్‌ను ఇండోర్‌స్టేడియంగా మార్చాలని ధర్నా

నాగార్జునసాగర్ : స్థానిక ఆఫీసర్స్‌క్లబ్‌ను ఇండోర్‌స్టేడియంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, యువకులు రహదారిపై గురువారం ధర్నా చేపట్టారు. ప్రభుత్వ ఆస్తులను ప్రవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తున్న సాగర్‌డ్యాం ఎస్ఈని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణబ్రహ్మానంద రెడ్డి, మద్దుకూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీనాయకులు ఉంగరాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నాగార్జున సాగర్–హైదరాబాద్ రహదారిపైఉన్న ఆఫీసర్స్ క్లబ్ డ్యాం నిర్మాణ సమయంలో ఆ తర్వాత ఎంతో మంది ఉన్నతాధికారులకు వినోదాన్ని, ఉల్లాసాన్ని ఇచ్చిందని తెలిపారు. కృష్ణాపుష్కరాల సమయంలో లక్షలాదిరూపాయలు పెట్టి మరమ్మతులు చేయించారని ప్రస్తుతం దానిని వేరేవారికి అప్పగించడం అన్యాయమన్నారు. రూ.కోట్ల విలువ చేసే క్లబ్‌ను ఇతరులకు అన్యాక్రాంతం చేయాలని భావించే సంబంధిత సాగర్‌డ్యాం ఇంజనీర్లను, నల్లగొండ సీఈని సస్పెండ్ చేయాలని నినిదాలు చేస్తూ హైద్రాబాద్–నాగార్జునసాగర్ రహదారిపై ధర్నా చేపట్టారు. వాహనాలు ఇరువైపుల నిలవడంతో పోలీసులు వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బిన్ని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న స్థానిక నాయకులు,యువకులు

బీఎల్ఆర్‌పై గుత్తా వ్యాఖ్యలు అర్థరహితం

మిర్యాలగూడ : కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సామాజిక వేత్త బీఎల్ఆర్‌పై అడవిదేవులపల్లిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ కేవలం అధికార పార్టీకి కొమ్ముకాయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, అర్జున్, నాయకులు చిలుకూరు బాలు, నాగునాయక్, నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి మండల కేంద్రంగా ఏర్పాటై ఏడేళ్లు గడుస్తున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నివేదితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలో సగానికి పైగా గిరిజన తండాలే ఉన్నాయని, ఏదైన అనారోగ్యానికి గురైతే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

డిండి: మండల పరిధిలోని పెద్దతండాలో గురువారం విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండల పరిధిలోని పెద్దతండాకు చెందిన మూడావత్ లక్ష్మీపతి(68) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పొలం వద్దకు వెళ్లిన ఆయన బావి మోటర్‌ను ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సైదులు తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం



సైదులును సన్మానిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ : లయన్స్‌క్లబ్ ద్వారా విస్తృతంగా సేవలు అందిస్తున్నామని మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని బృందావన్‌గార్డెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ, గ్రేటర్ పరిధిలో లయన్స్ క్లబ్ సీజేఎస్ దివ్యాంగ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ కార్యవర్గం ప్రమాణ, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం లయన్స్‌క్లబ్ సేవలు అందిస్తున్నామన్నారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్‌వి.శివప్రసాద్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో లయన్స్ క్లబ్ సేవలతో ప్రశంసలు పొందుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో రూ.3కోట్లతో సీటీ స్కాన్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మాశెట్టి శ్రీనివాస్ నేతృత్వంలో లయన్స్ క్లబ్ బాధ్యులు నిర్వహిస్తున్న నిత్య ఉచిత అల్పాహారం అందజేయడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ సీజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షులుగా కోల సైదులుతోపాటు వనిత డైమండ్ కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి గీత ప్రమాణ స్వీకారోత్సవం చేయగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేఎన్.ప్రసాద్, మిర్యాలగూడ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి లింగయ్య, బీఎం.నాయుడు, జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ దివ్య, నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాజు, కూటాల రాంబాబు, రోశయ్య, వెంకన్న, రామారావు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ అమరావతి సైదులు

మిర్యాలగూడ : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని తడకమళ్ల గ్రామంలో ముస్లిం, మైనార్టీలకు సంబంధించిన ఈద్గా, ఖబరస్తాన్‌లకు ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు హఫీజొద్దిన్, మిర్యాలగూడ కౌన్సిలర్ ఇలియాస్, ముస్లీం మైనార్టీ అసోసియేషన్ వెల్ఫేర్ అధ్యక్షుడు అహ్మద్ చావుష్, బాబా, సలీం, లింగయ్య, కుర్బాన్‌అలీ ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సివో షకీనా, పీఏపల్లి ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వెంకట్‌రెడ్డి, వల్లపురెడ్డి, మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రజిత, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన 25 డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి గురువారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, నట్వ గిరిధర్, నరేందర్‌రావు, ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలి

దేవరకొండ : మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురవారం దేవరకొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనంలో ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అనంతరం ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సీఈలు చెన్నారెడ్డి, లలిత, ఎస్ఈలు సురేష్, కృష్ణయ్య, ఈఈలు ధనుంజయరెడ్డి, ముజీబొద్దీన్, ఎంపీపీలు సునీతాజనార్ధన్‌రావు, ప్రతాప్‌రెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, వెంకటేశ్వర్‌రావు, సర్వయ్య, పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మిర్యాలగూడ : క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసికోల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు ఏర్పాడుతాయని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. గురువారం శ్రీనివాస్‌నగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ –17 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని 12 గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్, చెస్ క్యారంబోర్డు, తదితర క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి, ప్రిన్సిపాల్ కె నరసింహారెడ్డి, పీడీ ఇందిరా, పీఈటీ శాంతి, సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ సరోజ, ఉపసర్పంచ్ మురళి పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తిప్పన విజయసింహారెడ్డి

24గంటల విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వేములపల్లి : వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని బుగ్గబావిగూడెం సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరిగా అందించకపోవడంతో వేసిన పంట ఎండిపోయే దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, మండల నాయకులు ప్రణీత్‌రెడ్డి, భిక్షం, సైదులు, బొంగర్ల వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, కృష్ణమూర్తి, సురేష్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్



మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్‌లో ఇంట్లో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్న యనగందుల కృష్ణవేణి -శ్రీనివాస్



దేవరకొండ అయ్యప్పనగర్‌లో సింధు, రోహన్, అర్జున్‌లు మట్టితో తయారు చేసిన వినాయకుడి విగ్రహం

పాస్టర్స్ ఫెలోషిప్ మండల కార్యవర్గం ఎన్నిక

మాడుగులపల్లి : మండలంలోని తోపుచర్ల గ్రామంలోని గెత్సేమనే ప్రార్థన మందిరంలో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బొంగరాల శ్యాందయాకర్, ప్రధాన కార్యదర్శిగా మేడి రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా ఎజ్రాశాస్త్రి, కోశాధికారిగా జాన్, ఉప కార్యదర్శులుగా రాజేష్, ఎలీషా, కన్వీనర్లుగా సామేలు, సురేష్, లీగల్ అడ్వైజర్లుగా జకార్య, జనార్దన్, రాజు, గౌరవాధ్యక్షుడిగా యేసురత్నం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సీమోన్ తదితరులు పాల్గొన్నారు.

హాలియాలో దోమల బెడద తీవ్రం

- వార్డుల్లో ఫాగింగ్ మరిచిన మున్సిపల్ యంత్రాంగం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

హాలియా : హాలియా మున్సిపాలిటీలో ప్రజలను దోమలు హడలెత్తిస్తున్నాయి. సాయంత్రం అయ్యిందంటే చాలు పట్టణంలోని అన్ని వార్డుల్లో దోమల మోత మోగుతుంది. ఈ సమయంలో కాసేపు వీధుల్లో నిలబడి మాట్లాడేందుకు కూడా వీలుకాని పరిస్థితి నెలకొంటుందని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. అయితే దోమల నివారణకు మున్సిపల్ అధికార యంత్రాంగం ఏడాదికి కొంత ఖర్చు చేస్తున్నట్లు రికార్డులు చూపుతున్నా దోమలను మాత్రం నివారించలేకపోతోంది.

అధ్వానంగా డ్రెయినేజీలు

హాలియా మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12వార్డులు ఉన్నాయి. అయితే ప్రతి వార్డులో రోజు విడిచి రోజు దోమల నివారణకు ఫాగింగ్ చేయాల్సి ఉంది. కానీ ఎప్పుడో ఒకసారి మాత్రమే ఫాగింగ్ చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. రోజు విడిచి రోజు దోమల నివారణకు ఫాగింగ్ చేస్తే ఫలితం ఉంటుంది. పట్టణంలో ప్రధానంగా 2, 3, 4, 5, 6, 11, 12వ వార్డులో సరైన డ్రెయినేజీ కాల్వలు లేకపోవడం తోపాటు ఉన్న డ్రెయినేజీలు కూడా శుభ్రంగా లేని కారణంగా చాలా వార్డుల్లో దోమల బెడద అధికంగా ఉంది. అయితే మున్సిపల్ యంత్రాంగం దోమల నివారణకు సక్రమంగా ఫాగింగ్ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమకాటుకు గురవుతూ సీజన్ జ్వరాల బారిన పడుతూ ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో ప్రబలిన దోమల బెడద నుంచి కాపాడేందుకు మున్సిపల్ యంత్రాంగం ప్రతి రోజూ ఫాగింగ్ చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.



డ్రెయినేజీ లేక రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ : సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఎంలకు చెందిన 200 మంది కార్యకర్తలు వైస్ ఎంపీపీ అమరావతి సైదులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సంక్షేమం అందిస్తూ అందరి ముఖాల్లో ఆనందం నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తడకమళ్ల గ్రామానికి ఇప్పటికీ రూ.36.10కోట్లతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు గాను రూ.15.46కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సైదులుయాదవ్, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, సర్పంచ్ రవీందర్ నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు లింగయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



మిర్యాలగూడ టౌన్ : ఉరితాళ్లు మెడలో వేసుకొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు



హాలియా : వినాయకుడి విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

మిర్యాలగూడ టౌన్ : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(ఏఐటీయూసీ,సీఐటీయూ) జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మెడలో ఉరితాళ్లను వేసుకొని వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి ఎండీ సయీద్, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, అంగన్‌వాడీల అసోసియేషన్ జిల్లా నాయకురాలు బైరెడ్డి రాణిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ల నాయకురాళ్లు ప్రమీల, లక్ష్మి, రజిత, బి. నాగమణి, శ్రీదేవి, తూడి అరుణ, కవిత, వసుమతి, వనజ, వజ్రమ్మ, రాణి, లక్ష్మి, సైదాబీ, యాదాబాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినాయకుడి విగ్రహానికి వినతి

హాలియా : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుతూ గురువారం హాలియా పట్టణంలో వినాయకుడికి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మణెమ్మ, ప్రసన్నలక్ష్మి, అచ్చమ్మ, అరుణ, శ్రీదేవి, కాశమ్మ, వెంకటమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు పలువురు నాయకుల పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్ఆర్ఐ కొంపల్లి శ్రీనివాస్ తండ్రి బొలిగోర్ల రామసైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మండల కేంద్రంలోని శ్రీశ్రీనివాస ఫంక్షన్‌హాల్ నిర్వహించిన దశదినకర్మకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై రామసైదులు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారిలో ఎమ్మెల్యే నోముల భగత్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ఎగ్జిగ్యూటివ్ గోలి మధుసుధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాల బీజేపీ అధ్యక్షులు గౌతమ్‌రెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, వరంగల్, నల్లగొండ జిల్లాల ఇన్‌చార్జ్ లు పాపారావు, ప్రదీప్‌కుమార్, ప్రజా గాయకురాలు విమలక్క, అమర్ బీజేపీ రాష్ట్ర నాయకులు వైఎల్ శ్రీనివాస్, ఎంపీపీలు ఆంగోతు భగవాన్ నాయక్, చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, గురువయ్య, అనీల్ కుమార్, వైస్ఎంపీపీ దిలీప్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.



తిరుమలగిరి : రామసైదులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విమలక్క, నాయకులు

పులిచర్ల మండలం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దవూర : పులిచర్ల గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో 12 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గురువారం ఎమ్మెల్యే భగత్‌కు వినతిపత్రం అందించారు. జేఏసీ వినతికి ఎమ్మెల్యే భగత్ స్పందించి సమాచార నిమిత్తం సీఎం కేసీఆర్‌కు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, ఇంద్రకంటి వెంకట్‌రెడ్డి, దాసరి సైదమ్మనాగయ్య, దేవసాని పుల్లారెడ్డి, రవినాయక్, కిషన్, బాలాజీ, లక్ష్మయ్య, ఎల్లయ్య, చిరంజీవి,ముత్యంరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, ఏడుకొండలు, శ్రీను, నాగరాజు, చంద్రారెడ్డి పాల్గొన్నారు.